पेंशन निधि विनियामक एवं विकास प्राधिकरण
PENSION FUND REGULATORY AND DEVELOPMENT AUTHORITY

పదవీ విరమణ గురించి ముఖ్యమైన సమాచారం మరియు అవగాహన కార్యక్రమాలు

పింఛను నిధుల క్రమబద్ధీకరణ మరియు అభివృద్ధి ప్రాధికార సమితి

ఆర్థిక ఇబ్బందుల నుండి స్వేచ్ఛను పొందండి - ప్రయోజనాలను పొందండి

విషయాలు

1 పదవీ విరమణను అర్థం చేసుకోవడం 2

2 గుర్తుంచుకోవలసిన అంశాలు 7

3 పెన్షన్ ప్రోడక్ట్ ఫీచర్లు: కీలకమైన అంశాలు 11

4 ది మ్యాజిక్ ఆఫ్ నేషనల్ పెన్షన్ సిస్టమ్ 15

5 అటల్ పెన్షన్ యోజన యొక్క శక్తి/పవర్ 25

చివరి మాట 29

పదకోశం 30

హలో.
నా పేరు
ప్రొఫెసర్ మనీరామ్.

పదవీ విరమణ ప్రణాళిక మరియు పొదుపు గురించి తెలుసుకోవాలని మీలో చాలా మంది ఆసక్తి చూపడం నాకు సంతోషంగా ఉంది. ఈరోజు నేను మీతో పంచుకోబోయేది 18 ఏళ్ల వారికే కాకుండా 70 ఏళ్ల వారికి కూడా వర్తిస్తుంది.

ప్రకటన/ గమనిక

ఈ బుక్‌లెట్‌లో ఉన్న సమాచారం సచిత్ర, సమాచార మరియు విద్యా ప్రయోజనాల కోసం మాత్రమే మరియు PFRDA యొక్క ఆలోచనలు లేదా అభిప్రాయాలను ఏవిధంగానూ సూచించదు. బుక్‌లెట్‌లోని కంటెంట్ యొక్క ఖచ్చితత్వం, వర్తింపు, ఫిట్‌నెస్ లేదా సంపూర్ణతకు సంబంధించి PFRDA ఎటువంటి ప్రాతినిధ్యాన్ని లేదా వారెంటీలను ఇవ్వదు.

మొదటి ఎడిషన్ మే 2022. బుక్ ని రాసినవారు ఒప్పుకుంటే రీప్రొడెక్షన్ అనుమతించబడుతుంది.

చాప్టర్ 01

పదవీ విరమణను అర్థం చేసుకోవడం

మీ కళ్ళు మూసుకుని, మీరు ఇకపై పని చేయని సమయాన్ని ఊహించుకోండి. మీకు ఏమి కనిపిస్తుంది?

మీరు విశ్రాంతి తీసుకోవడం, **ప్రశాంతంగా సమయాన్ని గడపడం, మీ పిల్లలు** లేదా **మనవరాళ్లను చూడటానికి వెళ్లడం** మరియు **విహారయాత్ర చేయడం వంటివి చూసారా?**

ఫ్రెండ్స్, మీ జీవితంలో ఆ దశను మీరు పని మానేసి, మీరు దాచుకున్న సేవింగ్స్ తో జీవించడాన్ని పదవీ విరమణ అంటారు.

కాబట్టి మీరు ఊహించిన జీవితాన్ని గడపడానికి, ఇది మీరు తగినంత సేవింగ్స్ చేయవలసిన దశ.

- మీ ఇంటి అవసరాలు
- వైద్యపు ఖర్చులు
- మీ మరియు మీ కుటుంబ అవసరాలు
- వినోద కార్యకలాపాలు మరియు సెలవులు

మీ పదవీ విరమణ తర్వాత కూడా, వీటి కోసం మీకు తగినంత డబ్బు అవసరం.

మీరు మీ ఉద్యోగ జీవితం యొక్క ప్రారంభ దశలలో - ఆర్థిక పరిమితులు మరియు చింతల నుండి స్వేచ్ఛను **సంపాదించుకుంటే** ఇది సాధ్యమవుతుంది.

అంటే, **మీరు పదవీ విరమణ అవసరాల కోసం ముందస్తు చర్య** తీసుకోవాల్సిన సమయం ఇది.

మీరు సిద్ధంగా ఉన్నారా?

మీ పదవీ విరమణ కోసం ప్రణాళిక

మీ రిటైర్‌మెంట్‌ను ప్లాన్ చేయడం అంటే మీ జీవితాంతం మీ అవసరాలను మీరు కొనసాగించగలరని నిర్ధారించుకోవడానికి తగినంత సేవింగ్స్ చేయడం. మరో మాటలో చెప్పాలంటే, మీ పదవీ విరమణ తర్వాత సౌకర్యవంతంగా జీవించడానికి మీకు ఎంత డబ్బు అవసరమో నిర్ణయించే ప్రక్రియ.

దాని కోసం, మీరు మీ బంగారు సంవత్సరాలను చేరుకోవడానికి ముందు ఎంత సమయం మిగిలి ఉందో కూడా మీరు గుర్తించాలి.

కాబట్టి ఈరోజు సగటు ఆయుర్దాయం ఎలా ఉంటుందో ఒక అంచనా వేద్దాం.

ఎవరైనా సరే? నిజనికి, మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీలో చాలా మంది చాలా సంవత్సరాలు జీవిస్తారు, ఎందుకంటే ఆరోగ్య సంరక్షణ పురోగతితో ఆయుర్దాయం పెరిగింది.

భారతదేశంలో, నేడు సగటు వ్యక్తి 60 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ చేసిన తర్వాత 20 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం జీవిస్తున్నాడు.



అందువల్ల పదవీ విరమణలో మీ రోజువారీ అవసరాలను తీర్చడానికి మీకు తగినంత ఫండ్స్ అవసరం.

కానీ సరైన ప్రణాళిక లేకపోతే, పదవీ విరమణ చేసే సమయానికి మీ వద్ద తక్కువ ఫండ్స్ ఉండవచ్చు. అంటే, మీ నెలవారీ ఖర్చులను నిర్వహించడానికి మీ వద్ద తగినంత డబ్బు ఉండదు. అటువంటి పరిస్థితి మిమ్మల్ని తిరిగి ఉపాధిని వెతుక్కోనేలా చేస్తుంది. అయితే, **మీరు ఇప్పుడు ప్లాన్ చేస్తే, తరువాత డబ్బు అయిపోయే అవకాశాలు చాలా తక్కువ.**

కాబట్టి ఈరోజే మీ పదవీ విరమణను ప్లాన్ చేసుకోండి మరియు రేపు మీ స్వేచ్ఛను సంపాదించుకోండి!

అందరికీ పెన్షన్

సో మిత్రులారా, పదవీ విరమణ ప్రణాళికలో మీ ఉత్తమ ఛాయస్ ఏమిటో మీకు తెలుసా? సమాధానం మీరు అనుకున్నదానికంటే చాలా సులభం. ఇది ఒక పదం అదే- పెన్షన్. అవును, పదవీ విరమణ సంవత్సరాలలో పెన్షన్ మీకు బ్రెడ్ మరియు బట్టర్ అవుతుంది.

పదవీ విరమణ తర్వాత, మీరు సుఖంగా విశ్రాంతి తీసుకోవచ్చు ఎందుకంటే సౌకర్యవంతమైన జీవితాన్ని ఆస్వాదించడానికి మీకు తగినంత ఫండ్స్ ఉంటాయి.

పెన్షన్‌తో, మీరు హామీ ఇవ్వబడిన, స్థిరమైన నెలవారీగా అమౌంట్ని అందుకుంటారు

మీరు పని చేయని సంవత్సరాలకు కేటాయించిన డబ్బు నుండి పెన్షన్ వస్తుంది

పదవీ విరమణ తర్వాత మీ అవసరాలను మరియు కలలను చూసుకోవడానికి పెన్షన్ మీకు అవకాశాన్ని ఇస్తుంది

అయితే పెన్షన్లు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే అని మీరు అనుకుంటున్నారా? లేక ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేస్తున్న మీ తోటివారి కోసమా? అలా అనుకుంటే పొరపాటే.

నా ప్రియమైన మిత్రులారా, ప్రతి ఒక్కరూ పెన్షన్ పొందవచ్చు - మీరు కూడా.

ముందుగానే ప్రారంభించండి, మరింత ఆదా చేయండి

మీరు మీ పదవీ విరమణ ప్రణాళికను ఎప్పుడు ప్రారంభించాలని అనుకుంటున్నారు? ఇప్పుడేనా. అవును, మీరు సరిగ్గానే విన్నారు.

మీరు 18 మరియు 70 సంవత్సరాల మధ్య ఏ వయస్సులోనైనా మీ పదవీ విరమణ కోసం ప్లాన్ చేసుకోవచ్చు.

మీరు ఎంత త్వరగా ప్రారంభిస్తే, మీ అద్భుతమైన సంవత్సరాల్లో అంత ఎక్కువ పదవీ విరమణ సంపద (ప్రశాంతంగా చదవండి) ఉంటుంది.

నేను మీకు ఒక ఉదాహరణ చెబుతాను.

మీ ప్రస్తుత వయస్సు = 25 సంవత్సరాలు
నెలవారీ ఖర్చులు = ₹ 10,000
మీ పదవీ విరమణ వయస్సు = 60 సంవత్సరాలు
మీరు ప్లాన్ చేయాలనుకుంటున్న వయస్సు = 80 సంవత్సరాలు

ఇలా ఉండవచ్చని అనుకుందాం

ద్రవ్యోల్బణం = 5%

పెన్షన్ పెట్టుబడిపై రాబడి = 10%



వివిధ వయసుల వారీగా నేను ఉంచిన కొన్ని సినారియోస్ ని ఇక్కడ పేర్కొన్నాను. నెలవారీ ఖర్చుల యొక్క ద్రవ్యోల్బణం-సర్దుబాటు విలువ, నెలవారీ ప్రాతిపదికన పెట్టుబడి పెట్టవలసిన మొత్తం మరియు 60 సంవత్సరాలలో అవసరమైన పదవీ విరమణ సంపదను కింద చూడండి.

వయస్సు	25 (పదవీ విరమణకు 35 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి)	30 (పదవీ విరమణకు 30 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి)	45 (పదవీ విరమణకు 15 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి)
60 సంవత్సరాలలో ఖర్చుల విలువ	55,160	43,219	20,789
నెలకు పెట్టుబడి పెట్టవలసిన అమౌంట్	2,236	2,942	7,720
60 సంవత్సరాల వద్ద అవసరమైన కార్పస్	85 లక్షలు	67 లక్షలు	32 లక్షలు

ముందుగానే ప్రారంభించండి మరియు అనేక సంవత్సరాలలో మీ పెన్షన్ కోసం ఆదా చేయండి.

ఆ విధంగా, మీరు త్వరగా పదవీ విరమణ చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ - తర్వాత సంవత్సరాల్లో మీకు సౌకర్యంగా ఉంటుంది.

మనీరామ్ మంత్రం

- **పదవీ విరమణ అవసరాల** కోసం **ముందస్తు చర్య తీసుకోండి** మరియు ఆర్థిక పరిమితుల నుండి మీ స్వేచ్ఛను పొందండి.
- మీరు ప్రభుత్వ లేదా ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి కాకపోయినా **పెన్షన్ పొందవచ్చు.**
- **ముందుగానే పొదుపు** చేయడం ప్రారంభించండి, తద్వారా మీరు మీ పదవీ విరమణ సంపదను కూడబెట్టుకోవడానికి మరియు సేవింగ్స్ చేయడంలో గల ప్రయోజనాలను చాల సంవత్సరాల వరకు ఆస్వాదించగలుగుతారు. అలా చేయడం ద్వారా, మీరు మీ రిటైర్డ్ జీవితంలో సుఖంగా ఉంటారు.

మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని ఆన్‌లైన్‌లో తెరవడానికి ఇక్కడ క్లిక్ చేయండి www.npstrust.org.in/content/open-your-nps-account-online

చాప్టర్ 02

గుర్తుంచుకోవలసిన అంశాలు

పదవీ విరమణ ప్రణాళిక కోసం మీరు పరిగణించవలసిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఉన్నాయి

- **మీరు ఎప్పుడు పదవీ విరమణ చేయాలనుకుంటున్నారు?**
- **మీ పదవీ విరమణ తర్వాత మీకు ఎంత డబ్బు అవసరం?**
- **మీరు త్వరగా పదవీ విరమణ చేస్తే ఉండే ఖర్చులను తట్టుకోగలరా?**
- **మీరు పని చేయడం పూర్తిగా ఆపేసినప్పుడు స్థిరమైన ఆదాయం వస్తుందని ఎలా నిర్ధారిస్తారు?**

నేను మీకు వివరంగా చెప్తాను.

1. మొదటి విషయానికి వస్తే – **మీరు ఎప్పుడు పదవీ విరమణ చేయాలనుకుంటున్నారు?**

మీరు మరో 10 సంవత్సరాలు పని చేయాలనుకుంటున్నారా? 20 సంవత్సరాలు? 30 సంవత్సరాలు? లేదా అంతకు మించి కూడా ఉండవచ్చా? గుర్తుంచుకోండి, ఎవ్వరైనా 80 ఏళ్లు దాటి జీవిస్తారని భావిస్తారు; కాబట్టి మీరు ఎంత త్వరగా పదవీ విరమణ చేస్తే, మీకు పెన్షన్ అవసరమయ్యే కాలం ఎక్కువ అవుతుంది.

2. రెండవ పాయింట్ ఏమిటంటే - **పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా మీకు ఎంత డబ్బు అవసరం అవుతుంది?**

- ఇది ఆహారం, దుస్తులు మరియు మందుల కోసం మీ రోజువారీ ఖర్చులపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కొన్ని ఖర్చుల స్వభావం మారవచ్చు. ఉదాహరణకు, స్కూల్ ఫీజుల స్థానంలో ఎప్పుడు హాస్పిటల్ బిల్స్ ఉండచ్చు.

- పరిగణించవలసిన ముఖ్యమైన అంశం ద్రవ్యోల్బణం. దీన్ని ఒక సాధారణ ఉదాహరణతో వివరిస్తాను. ఈరోజు మీరు 1 కిలోల బియ్యాన్ని ₹ 50కి కొన్నారని అనుకుందాం. ఇప్పటి నుండి 10 సంవత్సరాలలో, 5% ద్రవ్యోల్బణంతో, అదే బియ్యం కొనడానికి మీకు ₹ 75 ఖర్చవుతుంది. మీరు మీ పదవీ విరమణ ప్రణాళికలో ద్రవ్యోల్బణాన్ని ఒక కారకంగా చేయకపోతే పెన్షన్‌లో లోటు వస్తుంది.

ఈరోజు మీకు 30 ఏళ్లు నిండితే మీ పదవీ విరమణ సమయంలో ఈ లెక్కన ఎంత ఉంటుంది.

ప్రస్తుత వయస్సు = 30 సంవత్సరాలు

ప్రస్తుత ఖర్చులు = నెలకు ₹ 10,000

60 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ మరియు 80 వరకు ప్రణాళిక

ద్రవ్యోల్బణం = 5%

పదవీ విరమణ సమయంలో ద్రవ్యోల్బణంతో లెక్కించిన- ఖర్చుల విలువ = నెలకు ₹ 43,000

ద్రవ్యోల్బణాన్ని లెక్కించకపోతే ఖర్చులకు అవసరమైన మొత్తంలో నెలవారీ కొరత = ₹ 33,000

పదవీ విరమణ కోసం ప్రణాళిక వేసేటప్పుడు ద్రవ్యోల్బణం ఎంత కీలకమైనదో మీరు స్పష్టంగా చూడవచ్చు.

3. మీరు త్వరగా పదవీ విరమణ పొందగలరా అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి, మీరు పదవీ విరమణ చేసినప్పుడు మీకు అవసరమైన మొత్తం ఎంతో మీరు గుర్తించాలి.

అదే ఉదాహరణతో కొనసాగిద్దాం.

మీ వయస్సు 30 సంవత్సరాలు

మీ ప్రస్తుత నెలవారీ ఖర్చులు ₹ 10,000

ద్రవ్యోల్బణం 5%

మీ పెన్షన్ పెట్టుబడిపై రాబడి 10%

మీ పొదుపు కనీసం 80 ఏళ్ల వరకు కొనసాగాలని మీరు కోరుకుంటారు

మీరు 60 ఏళ్ల వరకు పని చేస్తే, మీరు నెలకు ₹ 2,942 వరకు ఆదా చేయాలి

కానీ మీరు 50 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ చేయాలనుకుంటే, మీరు తప్పనిసరిగా చాలా ఎక్కువ ఆదా చేయాలి – అంటే, నెలకు ₹ 6,660

4. మీ పదవీ విరమణ తర్వాత స్థిరమైన మరియు తగినంత ఆదాయం పొందుతున్నారని నిర్ధారించడానికి, మీరు గుర్తుంచుకోవలసిన ముఖ్య అంశం ఏమిటంటే **మీ పెన్షన్ పెట్టుబడిపై రాబడి.**

మీరు ద్రవ్యోల్బణాన్ని అధిగమించాలనుకుంటే, మీరు మీ పెట్టుబడులను తెలివిగా ఎంచుకోవాలి. వివిధ పెట్టుబడి ఎంపికలతో అనుబంధించబడిన నష్టాలు మరియు రాబడిని అర్థం చేసుకోండి.

మీరు ప్రతి నెల ₹ 500 పెట్టుబడి పెట్టండి. 30 సంవత్సరాల చివరిలో మీ పెన్షన్ పెట్టుబడిపై అంచనా వేయబడిన రాబడి వివిధ రకాలైన పెట్టుబడులలో భిన్నంగా ఉంటుంది.

బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి ఫిక్స్‌డ్ రిటర్న్ ఇన్వెస్ట్‌మెంట్‌లు సురక్షితమైనవి అయితే మార్కెట్-లింక్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ కంటే తక్కువ రాబడిని ఇస్తాయి.

సంవత్సరానికి 6% చొప్పున స్థిర రాబడిలో పెట్టుబడి పెట్టడం మాత్రమే మీకు ₹ 5,00,000 ఇస్తుంది. ఈక్విటీలో సంవత్సరానికి 12% పెట్టుబడితో, మీకు ₹ 17,47,482 రిటైర్మెంట్ ఫండ్ వస్తుంది.

పదవీ విరమణ ప్రణాళికను ప్రభావితం చేసే కారకాలు మీకు ఇప్పుడు తెలుసు, కానీ మీరు దానిని అమలు చేయడానికి చేయాల్సింది ఏమిటి? వివరాల కోసం చదవడం కొనసాగించండి.

మీ పదవీ విరమణ ప్రణాళికను రూపొందించడం

సరే, మనం కలిసి మీ కోసం ఒక రిటైర్‌మెంట్ ప్లాన్‌ను డిజైన్ చేద్దాం. దాని చేయడానికి రెండు మార్గాలు ఉన్నాయి.

1. ముందుగా, మీరు మీ పదవీ విరమణ కోసం ఆదా చేయాల్సిన అమౌంట్ ఎంతో గుర్తించాలి. ఎలా చేయాలో ఆలోచిస్తున్నారా? **పదవీ విరమణ కాలిక్యులేటర్** ఎలా ఉంటుందో ఇక్కడ చూడండి.

- మీకు నెలవారీ పెన్షన్ ఎంత కావాలనుకుంటున్నారో మీరు నిర్ణయించుకోవచ్చు
- కాలిక్యులేటర్ మీ పెన్షన్ మొత్తం ఆధారంగా ఎంత
- ఆదా చేయాలి అనేది మీకు తెలియజేస్తుంది మీరు ఈ లింక్‌లో పదవీ విరమణ కాలిక్యులేటర్‌ను చూడవచ్చు

www.npstrust.org.in/content/pension-calculator

మీరు పదవీ విరమణ చేసే సమయానికి మీ వద్ద తగినంత పెద్ద మొత్తంలో ఫండ్స్ ఉండటానికి మీ వయస్సు ప్రకారం **మీరు ప్రతి నెలా ఆదా చేయవలసిన మొత్తాన్ని** ఈ పట్టిక చూపుతుంది.



2. తరువాత, **మీరు మీ ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయాలి.**

- మీరు ప్రస్తుతం సంపాదిస్తున్న డబ్బుతో మీ వయస్సులో ఎంత ఆదా చేయగలరో ఒకసారి పరిశీలించండి
- సేవ్ చేయడం ప్రారంభించండి. అమౌంట్ తక్కువగా ఉంటే చింతించకండి. మీ వద్ద డబ్బు ఉన్నప్పుడు మరింత ఆదా చేసుకోండి
- మీరు ఇప్పుడు భరించగల రిస్క్ ని అంచనా వేయండి. మీరు చిన్న రివార్డ్‌లతో సురక్షితమైన పెట్టుబడులు లేదా పెద్ద మొత్తంలో చెల్లించే ప్రమాదకర పెట్టుబడులను ఎంచుకోవచ్చు

3. చివరగా, **వివిధ పెన్షన్ ప్లాన్‌లను అన్వేషించండి.**

- ఎంచుకున్న ప్లాన్ పెన్షన్ (ఎన్‌పిఎస్(NPS), ఇన్సూరెన్స్ మరియు ఇతర) అందజేస్తుందో లేదో తనిఖీ చేయండి
- గ్యారెంటీ పెన్షన్‌ను పొందడంలో ప్లాన్ మీకు సహాయపడుతుందో లేదో తనిఖీ చేయండి
- మీ పెన్షన్ ప్లాన్ ఏయే అసెట్ క్లాస్‌లలో ఇన్వెస్ట్ చేస్తుందో తెలుసుకోండి

మీరు అందుబాటులో ఉన్న వివిధ రకాల ప్లాన్‌లను సమీక్షించి, ఆర్థిక ప్రయోజనాలు మరియు నష్టాలను అర్థం చేసుకున్న తర్వాత మీ నిర్ణయం తీసుకోండి. అలాగే, గైడ్ చేయడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. మీరు కాల్ సెంటర్ నంబర్‌లు 1800110708 మరియు 1800110069లో నన్ను, మీ PFRDA సపోర్ట్ లో సంప్రదించవచ్చు. ఎన్ పిఎస్(NPS)మరియు ఎపిజె సంబంధిత ప్రశ్నల కోసం మీరు మమ్మల్ని 1800222080 మరియు 18008891030 నంబర్‌లలో కూడా సంప్రదించవచ్చు.

మనీరామ్ మంత్రం

మీ అంచనా వేసిన ఖర్చులు మరియు ప్రస్తుత వయస్సు ఆధారంగా మీరు ఎంత ఆదా చేయవచ్చో అర్థం చేసుకోవడం ద్వారా మీ పదవీ **విరమణ ప్రణాళికను** రూపొందించడం ప్రారంభమవుతుంది.

మీ పెన్షన్ పెట్టుబడి కోసం **మీకు ఉన్న ఎంపికలను** గుర్తించండి.

వివిధ ఎంపికల కోసం **నష్టాలు** మరియు రాబడిని **అర్థం చేసుకోండి.**

చాప్టర్ 03

పెన్షన్ ప్రోడక్ట్ ఫీచర్లు: కీలకమైన అంశాలు

పదవీ విరమణ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు ద్రవ్యోల్బణం యొక్క ప్రాముఖ్యతను మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నారు. ద్రవ్యోల్బణంపై గెలవాలంటే మీ డబ్బు వేగంగా పెరగాలి.

1. ముందుగా, **మీ పెట్టుబడి ఎంపిక ఎంతవరకు రెగ్యులేట్ చేయబడిందో గుర్తించండి.**

- మీ డబ్బు బాధ్యతాయుతంగా పెట్టుబడి పెట్టబడిందని రెగ్యులేషన్స్ నిర్ధారిస్తాయి
- రెగ్యులేటర్ జారీ చేసిన ప్రోడక్ట్ మార్గదర్శకాల ప్రకారం మీ పెట్టుబడులు నిర్వహించబడతాయి

2. రెండవది, **మీ పెన్షన్ ప్లాన్ నిర్వహణ ఖర్చును లెక్కించండి.**

- అధిక ఖర్చులు తక్కువ రాబడిని సూచిస్తాయి - గుర్తుంచుకోండి!
- ఖర్చులు మీ పెట్టుబడిపై వచ్చే రాబడిని ప్రభావితం చేస్తాయి, కాబట్టి తక్కువ ధరలో పెట్టుబడుల కోసం ప్రయత్నించండి

3. మూడవది, **పెన్షన్ ప్లాన్ ఎంత పారదర్శకంగా ఉందో తనిఖీ చేయండి.**

పెన్షన్ ప్లాన్ ఛార్జీలు ఎంత ఉంటాయి మరియు పెన్షన్ కోసం ఆదా చేసినది ఎలా పెట్టుబడి పెట్టబడుతుందో ఖచ్చితంగా చూపిస్తే, నిర్ణయం తీసుకోవడం సులభం అవుతుంది

4. నాల్గవది, ఫిర్యాదులు/సమస్యలను పరిష్కరించి, **పెన్షన్ ప్లాన్ సర్వీస్ డెలివరీని అందజేస్తుందో లేదో తెలుసుకోండి.**

- మీ ఫిర్యాదులను ముందుగానే మరియు నిర్ణయాత్మకంగా పరిశీలించడానికి ఒక పద్ధతి ఉండాలి
- మీకు అవసరమైనప్పుడు పరిష్కారాన్ని అందించడానికి ఎవరైనా అందుబాటులో ఉండే సౌకర్యవంతమైన కమ్యూనికేషన్ ఛానెల్‌ని కలిగి ఉండాలి

5. తరువాత, **ప్రణాళిక** ప్రారంభం నుండి మరియు గత ఐదు నుండి ఏడు సంవత్సరాలలో **ఎలా పనిచేసిందో** తెలుసుకోండి.

- రాబడులు స్థిరంగా ఉండాలి
- రాబడులు ఒక సంవత్సరం తక్కువగా మరియు తదుపరి సంవత్సరం ఎక్కువగా ఉండకూడదు

6. చివరగా, **పెన్షన్ ప్లాన్ ఆన్‌లైన్ సేవలను** అందిస్తుందో లేదో తనిఖీ చేయండి.

నేను ఆన్‌లైన్ సేవల ప్రాముఖ్యతను నొక్కి చెప్పాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో జరుగుతున్న విషయాలతో ఈ రోజు మీ జీవితంలో ప్రతి విషయం ఎంత సులభంగా ఉందో మీకు తెలుసు.

మీరు ఈ ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, సరైన పెన్షన్ పెట్టుబడిని ఎంచుకోవడం చాలా సులభం.

పదవీ విరమణ కోసం పెట్టుబడి ఎంపికలు

సరైన పెట్టుబడి ఎంపికను ఎంచుకోవడానికి చాలా ఆలోచన మరియు ప్రణాళిక అవసరం. మరియు, చాలా గందరగోళం కూడా ఉండవచ్చు. అందుకే మీకు సహాయం చేయడానికి నేను ఇక్కడ ఉన్నాను.

మీరు నేషనల్ పెన్షన్ సిస్టమ్ (NPS), అటల్ పెన్షన్ యోజన (APY), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF), మ్యూచువల్ ఫండ్‌లు మరియు ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు మ్యూచువల్ ఫండ్‌ల నుండి పెన్షన్ పథకాల నుండి ఎంచుకోవచ్చు. మీ అవగాహన కోసం నేను ప్రతి మోడల్ ని జాబితా చేసాను. మీకు ఏది ఉత్తమంగా పని చేస్తుందో దానిని మీరు ఎంచుకోవచ్చు.

ఈ ప్లాన్‌ల యొక్క కొన్ని ముఖ్యమైన లక్షణాలను పరిశీలించండి.

	నేషనల్ పెన్షన్ సిస్టమ్ (NPS)	అటల్ పెన్షన్ యోజన (APY)	పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF)	మ్యూచువల్ ఫండ్స్	ఇన్సూరెన్స్ కంపెనీల నుండి పెన్షన్ పథకాలు
ఎక్కడ పెట్టుబడి పెట్టబడుతుంది	ఈక్విటీ/బాండ్లు	ఈక్విటీ/బాండ్లు	బాండ్లు మరియు ఇతరులు	ఈక్విటీ/బాండ్లు	ఈక్విటీ/బాండ్లు
ఫిక్స్‌డ్ రిటర్న్స్	లేదు	పెన్షన్ మొత్తానికి హామీ ఇవ్వబడుతుంది	అవును	కాదు	కాదు
పెట్టుబడి ఖర్చు	0.26-0.3%	అందుబాటులో లేదు	శూన్యం	1-2%	>5%
ప్రయోజనాలు	1. పోర్టబుల్ 2. తక్కువ ధర 3. సెక్షన్ 80C కింద చేసిన సేవింగ్స్ కోసం పన్ను ప్రయోజనాలను పొందవచ్చు మరియు సెక్షన్ 80CCD (1B) కింద ప్రత్యేకంగా ₹ 50,000 పొందవచ్చు. 4. ఏకమొత్తం + రెగ్యులర్ పెన్షన్ 5. షరతులకు లోబడి విత్ డ్రా చేయవచ్చు 6. ప్రీ-మెచ్యూర్ క్లోజర్ సాధ్యమవుతుంది 7. విత్ డ్రా చేసినందుకు పన్ను ఉండదు 8. మీరు యాన్యుటీని కొనుగోలు చేసినప్పుడు GST లేదు	1. షరతులకు లోబడి ప్రీ-మెచ్యూర్ క్లోజర్ సాధ్యమవుతుంది 2 కంట్రిబ్యూషన్ ఆధారంగా స్థిరమైన పెన్షన్ మొత్తం 3. సెక్షన్ 80 CCD (1B) కింద సేవింగ్స్ కిగాను పన్ను ప్రయోజనాలు	1. పోర్టబుల్ 2. ఒకే మొత్తంగా పొందగల ప్రయోజనాలు 3. ఫిక్స్డ్ రిటర్న్ 4. సెక్షన్ 80C కింద పన్ను ప్రయోజనం 5. షరతులకు లోబడి ప్రీ-మెచ్యూర్ క్లోజర్ సాధ్యమవుతుంది	1. లాక్-ఇన్ వ్యవధి లేదు; ఎగ్జిట్ ఛార్జీలు విధించబడతాయి 2. ఎంచుకోవడానికి వివిధ రకాల పథకాలు 3. సెక్షన్ 80C కింద ప న్ను ప్రయోజనం	1. లైఫ్ కవర్‌తో పాటు వస్తుంది 2. సెక్షన్ 80C కింద పన్ను ప్రయోజనం
నష్టాలు	1. ఎగ్జిట్ ఛార్జీలతో కనీసం 5 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి	1. పెట్టుబడి పెట్టేందుకు ఛాయస్ లేదు	1. ఎగ్జిట్ ఛార్జీలతో కనీసం 5 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి 2. గరిష్ట పెట్టుబడి మరియు రాబడిపై పరిమితి	1. ఎంచుకోవడానికి చాలా ఎక్కువ నిధులు ఉన్నాయి 2. ఫండ్స్‌ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి	అధిక ధరలు, అది పెట్టుబడిదారుల రాబడిని తగ్గిస్తుంది

పెన్షన్ ప్రయోజనం

మీరు పదవీ విరమణ చేసినప్పుడు, మీకు ఫండ్స్ పెద్ద మొత్తంలో అనిపించవచ్చు(అది పెద్ద మొత్తంలో డబ్బులాగా అనిపించవచ్చు) కానీ మీరు ఇప్పటికీ డైలమాలో ఉండవచ్చు. మీరు దీన్ని ఒకే మొత్తంగా అలాగే ఉంచాలా లేదా మీ పేచెక్ మాదిరిగా ప్రతి నెల ప్రెమెంట్స్ అందుకునేలా మార్చాలా?

మీ అప్పులను తీర్చడానికి, మీ కుటుంబం కోసం ఖర్చు చేయడానికి లేదా సెలవులకు వెళ్లడానికి పెద్ద మొత్తంగా ఉంచితే మీకు ఉపయోగపడుతుంది. అయినప్పటికీ, అనేక అధ్యయనాలు 'రిటైర్‌మెంట్ పాట్' చాలా త్వరగా కరిగిపోతాయని చెప్తున్నాయి, కొన్నిసార్లు పదవీ విరమణ చేసినప్పటి నుండి కేవలం ఐదు సంవత్సరాల కంటే ముందే జరగవచ్చు. గుర్తుంచుకోండి, 60 ఏళ్లు దాటిన ఎవ్వరైనా ఆపై 20 ఏళ్లు దాటి జీవించగలరు అనే భావన ఉంది. ఒక సాధారణ పదవీ విరమణ ఆదాయం, మరోవైపు, ఊహించదగినది మరియు నెలవారీ బడ్జెట్‌లను మరింత సులభంగా నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు ఉద్యోగ సంవత్సరాల్లో సాధారణ పేచెక్కును దగ్గరగా ఉంటుంది.

పెద్ద మొత్తంగా చేసే పేమెంట్ కంటే పెన్షన్ ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి దిగువ పోలికను పరిశీలించండి.

పెన్షన్/యాన్యుటీ	పెద్ద మొత్తంలో ప్రెమెంట్స్
రెగ్యులర్ చెల్లింపులకు హామీ ఇవ్వబడింది	రెగ్యులర్ పేఔట్స్ ఉండవు
ఆర్థిక భద్రతకు మెరుగైన భావాన్ని ఇస్తుంది	విత్ డ్రా చేయడానికి అనుకూలంగా ఉంటుంది, కానీ మీరు ఎక్కువ బాధ్యత ఉండటం అవసరం
ఖర్చులను నిర్వహించడానికి అధిక సంభావ్యత	అధికంగా ఖర్చు చేసే అవకాశాలు ఎక్కువ
మీరు మీ జీవితకాలంలో హామీతో కూడిన చెల్లింపులను అందుకుంటారు	మీరు గ్రహించేలోపు డబ్బు అయిపోయే అవకాశం చాలా ఎక్కువ
మీ పదవీ విరమణ సమయంలో కూడా సేవింగ్స్ ప్లాన్ చేయడంలో మీకు సహాయపడుతుంది	ఒకరు స్థిరమైన ఆదాయాన్ని పొందగలరని నిర్ధారించుకోవడానికి చాలా వివరణాత్మక ఆర్థిక జ్ఞానం మరియు స్థిరమైన పర్యవేక్షణ అవసరం

కాబట్టి, తర్వాత ఏమిటి?

మనం అనేక రకాల ప్లాన్‌లను చర్చించాము, అయితే, మీరు రెండింటిని మరింత వివరంగా అర్థం చేసుకోవాలి - అవి, నేషనల్ పెన్షన్ సిస్టమ్ మరియు అటల్ పెన్షన్ యోజన. ఇవి మెజారిటీ ప్రజల అంచనాలను అందుకుంటాయని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. అయితే మనం ఎన్‌పిఎస్(NPS) మరియు ఎపిజె(APY) గురించి తదుపరి అధ్యాయానికి వెళ్లే ముందు, ఈ రోజు నుండే మీరందరూ తప్పనిసరిగా తీసుకోవలసిన కొన్ని ముందుజాగ్రత్త చర్యలపై నేను తెలియచేయాలి అనుకుంటున్నాను.

రెగ్యులర్ పెన్షన్ పొందడానికి మరియు ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండటానికి ముందుగానే ప్లాన్ చేయండి

- మీ ఖర్చులను చెక్ చేసుకోండి
- వినియోగం, జీవనశైలి మరియు ఖర్చుల కోసం రుణాలు తీసుకోవడం మానుకోండి
- మీ ఆర్థిక డాక్యుమెంట్లను క్రమంలో ఉంచండి
- నామినీ వివరాలను ఎల్లప్పుడూ అప్‌డేట్ చేయండి

మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అపరిచితులతో ఎలాంటి ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దు.
- మీ డెబిట్ కార్డ్ మరియు దాని వివరాలను ఇతరులకు ఇవ్వకండి.
- డిజిటల్ ట్రాన్సక్షన్ చేసేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండండి.
- తెలియని వ్యక్తి నుండి మీ అకౌంట్ కి డబ్బును స్వీకరించడానికి అంగీకరించవద్దు.
- ఎవరికీ మీ ఫోన్/కంప్యూటర్ యాక్సెస్ ఇవ్వవద్దు.
- KYC సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండండి - మీ బ్యాంక్/ఆర్థిక సంస్థ బ్రాంచ్‌తో నేరుగా లేదా వారి వెబ్‌సైట్‌లో మాత్రమే డీల్ చేయండి.

మనీరామ్ మంత్రం

పెట్టుబడి పెట్టడానికి ముందు పరిగణించవలసిన ముఖ్య అంశాలు – **ఖర్చు, పారదర్శకత, నిబంధనలు మరియు సర్వీస్ అందించే విధానం.**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ మరియు **అటల్ పెన్షన్ యోజన** మెజారిటీ ప్రజల అంచనాలను అందుకుంటాయి.

ఒకేసారి చెల్లింపులతో పోలిస్తే పెన్షన్‌లు రెగ్యులర్ ప్రెమెంట్స్ ని అందిస్తాయి.

చాప్టర్ 04

ది మ్యాజిక్ ఆఫ్ నేషనల్ పెన్షన్ సిస్టమ్

సరే ప్రజలారా, పెన్షన్ ప్లానింగ్ విషయంలో మీరు మా సూపర్ స్టార్ కోసం సిద్ధంగా ఉన్నారా?

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (NPS)ని మీకు అందిస్తున్నాను.

ఎన్‌పిఎస్(NPS) అనేది వ్యక్తిగత పెన్షన్ ఖాతాలోకి డబ్బును పొందే అవకాశాన్ని ఇచ్చే పథకం. ఇది మీ ఉద్యోగ జీవితాంతం ఈ ఖాతాలో డబ్బును డిపాజిట్ చేయడానికి మరియు పదవీ విరమణ తర్వాత ఆనందించడానికి ఉపయోగపడుతుంది. అంతే కాదు! ఎన్‌పిఎస్(NPS) మీకు సంవత్సరంలో ఎప్పుడైనా పెట్టుబడి పెట్టడానికి వెసులుబాటును ఇస్తుంది. ఇది విత్‌డ్రా సమయంలో కూడా పన్ను మినహాయింపులకు మీకు అర్హత కల్పిస్తుంది.

ఈ ప్రత్యేకమైన పెన్షన్ ప్లాన్ యొక్క ప్రయోజనాలను మరింత లోతుగా పరిశీలిద్దాం.



సరళత

ఒక సాధారణ ప్రాసెస్ ద్వారా ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని తెరవండి మరియు మీ శాశ్వత పదవీ విరమణ అకౌంట్ నెంబర్ (PRAN)ని పొందండి.

అనుకూలంగా ఉన్నప్పుడు సేవింగ్స్

ఎన్‌పిఎస్(NPS) మీరు సంవత్సరంలో ఏ సమయంలోనైనా ఏదైనా అమౌంట్ ని సేవ్ చేయడానికి మీకు స్వేచ్ఛనిస్తుంది (ఆదా కనీసం ₹ 500; సంవత్సరానికి మొత్తం ఆదా తప్పనిసరిగా ₹ 1000 మరియు అంతకంటే ఎక్కువ ఉండాలి).

పెట్టుబడి పెట్టే స్వేచ్ఛ

వివిధ పెన్షన్ పెట్టుబడి ఎంపికల మధ్య ఎంచుకోవడానికి ఎన్‌పిఎస్(NPS) మిమ్మల్ని అనుమతిస్తుంది, కాబట్టి మీరు మీ పదవీ విరమణను మీకు కావలసిన విధంగా ప్లాన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం ఈ అధ్యాయంలోని "ఎన్‌పిఎస్(NPS) కింద పెట్టుబడి ఎంపికలు" విభాగాన్ని చూడండి.

పోర్టబిలిటీ

మీరు ఎన్‌పిఎస్(NPS) ఖాతాను తెరిచిన తర్వాత, అది మీతో ఎప్పటికీ ఉంటుంది – పని వలన మీరు మీ నగరాన్ని లేదా ఉద్యోగాన్ని మార్చుకున్నా.

తక్కువ ఖర్చు

భారతదేశంలో అత్యంత తక్కువ ధర కలిగిన పెన్షన్ ప్లాన్‌లలో ఎన్‌పిఎస్(NPS) ఒకటి. ఇది దీర్ఘకాల పొదుపులు మరియు పెట్టుబడుల ద్వారా మీ రిటైర్ మెంట్ ఫండ్‌ను పెంచుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది, ఇది ద్రవ్యోల్బణాన్ని అధిగమించి మీకు రాబడిని ఇస్తుంది.

యాక్సెస్ చేయడం తేలిక

మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని e-NPS ద్వారా లేదా ఏదైనా PoPల ద్వారా ప్రారంభించండి మరియు ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించి మీ అకౌంట్ని ఆన్‌లైన్ లోనే ఆదా కూడా చేయండి.

పన్ను సామర్థ్యం

మీ సేవింగ్స్ కి పన్ను మినహాయింపు వర్తిస్తుంది. మరిన్ని వివరాల కోసం "ఎన్‌పిఎస్(NPS) కింద పన్ను విధింపు" విభాగాన్ని చూడండి.

స్థిరత్వం

ఎన్‌పిఎస్(NPS) పెన్షన్ చెల్లింపుల యొక్క సాధారణ స్ట్రీమ్‌ను అందిస్తుంది కాబట్టి మీరు మీ సాధారణ ఆదాయం గురించి చింతించడం మానేయవచ్చు (మీరు ఎంచుకున్న పెన్షన్ రకాన్ని బట్టి అవి స్థిరంగా ఉండవచ్చు లేదా మారవచ్చు).

బాగా రెగ్యులేట్ చేయబడింది

ఎన్‌పిఎస్(NPS) పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ మరియు డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA)చే నియంత్రించబడుతుంది, ఇది పారదర్శక పెన్షన్ పెట్టుబడి నిబంధనలను, ఎన్‌పిఎస్(NPS) ట్రస్ట్ ద్వారా నిర్వహించబడే నిధుల యొక్క సాధారణ పర్యవేక్షణ మరియు పనితీరు సమీక్షను అందిస్తుంది.

ఎన్‌పిఎస్(NPS) కింద పెట్టుబడి ఎంపికలు

ఇప్పుడు, ఎన్‌పిఎస్(NPS) క్రింద అందుబాటులో ఉన్న పెట్టుబడి ఎంపికలను నిశితంగా పరిశీలిద్దాం. మీరు యాక్టివ్ ఛాయిస్, ఆటో ఛాయిస్ లేదా ఇతర ఎంపికలను ఎంచుకోవచ్చు.

యాక్టివ్ ఛాయిస్ అంటే ఏమిటి?

మీరు పెట్టుబడి మార్కెట్‌ను బాగా అర్థం చేసుకున్న వ్యక్తి అయితే, మీరు ఈ ఎంపికను ఎంచుకోవచ్చు. పేరు సూచించినట్లుగా, ఈ ఆప్షన్ ఈక్విటీ (E), కార్పొరేట్ డెట్ (C), ప్రభుత్వ సెక్యూరిటీలు (G) మరియు ప్రత్యామ్నాయ ఆస్తులు (A) యొక్క ఆస్తి తరగతులలో మీ సేవింగ్స్ ని ఎలా పెట్టుబడి పెట్టాలి అనే దాని గురించి చురుకుగా నిర్ణయాలు తీసుకోవడానికి మీకు అవకాశాన్ని ఇస్తుంది.

ఆటో ఛాయిస్ అంటే ఏమిటి?

మీరు దీన్ని సరళంగా ఉంచాలనుకునే వ్యక్తి అయితే మరియు మీ ఫండ్ మేనేజర్ మీ పెట్టుబడులను నిర్వహించాలని కోరుకునే వ్యక్తి అయితే, ఆటో ఛాయిస్ మీకు ఉత్తమ ఆప్షన్. మీ వయస్సు ఎంత అనే దాని ఆధారంగా డైనమిక్‌గా నిధులను కేటాయించడం ద్వారా ఇది మీ పెట్టుబడిని వివిధ అసెట్ క్లాస్ లలో విస్తరిస్తుంది. ఆటో ఛాయిస్‌లో అందుబాటులో ఉన్న మూడు ఆస్తి తరగతులు అగ్రెసివ్, మోడరేట్ మరియు కన్సర్వేటివ్.

పథకం మరియు పెన్షన్ ఫండ్ మేనేజర్ మార్పు

ఆర్థిక సంవత్సరంలో నాలుగు సార్లు ఆటో మరియు యాక్టివ్ పథకాల మధ్య మారడానికి సబ్‌స్క్రైబర్‌కు ఛాయస్ ఉంది. సంవత్సరానికి ఒకసారి పెన్షన్ ఫండ్ మేనేజర్లను కూడా మార్చవచ్చు.



ఈ ఆస్తి తరగతులను వివరంగా పరిశీలిద్దాం.

అగ్రెసివ్ లైఫ్ సైకిల్ ఫండ్

ఈ ఫండ్ మీ ఈక్విటీ పెట్టుబడిని మీ మొత్తం ఆస్తులలో 75%కి పరిమితం చేస్తుంది. మీ వయస్సు పెరిగే కొద్దీ, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్‌లలో మీ ఎక్స్‌పోజర్ క్రమంగా తగ్గుతుంది.
అగ్రెసివ్ లైఫ్ సైకిల్ ఫండ్ కింద మీ వయస్సు ప్రకారం మూడు ఆస్తి తరగతుల్లో మీ సేవింగ్స్ ఎలా కేటాయించబడుతుందో చూడండి.

వయస్సు (సంవత్సరలు)	అసెట్ క్లాస్ E	అసెట్ క్లాస్ C	అసెట్ క్లాస్ G
35 వరకు	75	10	15
36	71	11	18
37	67	12	21
38	63	13	24
39	59	14	27
40	55	15	30
41	51	16	33
42	47	17	36
43	43	18	39
44	39	19	42
45	35	20	45
46	32	20	48
47	29	20	51
48	26	20	54
49	23	20	57
50	20	20	60
51	19	18	63
52	18	16	66
53	17	14	69
54	16	12	72
55 మరియు ఆ పైన	15	10	75

మోడరేట్ లైఫ్ సైకిల్

ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్‌లలో ఎక్స్‌పోజర్ 35 సంవత్సరాల వరకు మీ మొత్తం ఆస్తులలో 50% మరియు మీరు వయస్సు పెరిగే కొద్దీ తగ్గుతుంది.
ఒకసారి చూడండి.

వయస్సు (సంవత్సరలు)	అసెట్ క్లాస్ E	అసెట్ క్లాస్ C	అసెట్ క్లాస్ G
35 వరకు	50	30	20
36	48	29	23
37	46	28	26
38	44	27	29
39	42	26	32
40	40	25	35
41	38	24	38
42	36	23	41
43	34	22	44
44	32	21	47
45	30	20	50
46	28	19	53
47	26	18	56
48	24	17	59
49	22	16	62
50	20	15	65
51	18	14	68
52	16	13	71
53	14	12	74
54	12	11	77
55 మరియు ఆ పైన	10	10	8

విత్ డ్రాల్ లేదా ఎగ్జిట్‌పై ఎన్‌పిఎస్(NPS) కింద పన్ను

విత్ డ్రాల్ -ఎగ్జిట్ విభాగంలో ముందుగా పేర్కొన్న షరతులకు లోబడి, పాక్షిక/మొత్తంగా/ మరణం సంభవించిన సమయంలో ఎటువంటి ట్యాక్స్ లేకుండా డ్రాల్ చేసేందుకు మీరు అర్హులు.

యాన్యుటీ/పెన్షన్ కొనుగోలుపై ఎన్‌పిఎస్(NPS) కింద పన్ను

- యాన్యుటీ కొనుగోలు కోసం పెట్టిన పెట్టుబడిపై ఎలాంటి ట్యాక్స్ విధించబడదు. రెగ్యులర్ పెన్షన్/యాన్యుటీ మీ వ్యక్తిగత
- పన్ను శ్లాబు ఆధారంగా ఏదైనా ఇతర ఆదాయం వలె పన్ను విధించబడుతుంది.

కంజర్వేటివ్ లైఫ్ సైకిల్ ఫండ్

ఈ ఫండ్ మీకు 35 ఏళ్లు వచ్చే వరకు మొత్తం ఆస్తులలో 25% వరకు ఈక్విటీకి కేటాయింపును పరిమితం చేస్తుంది మరియు వయస్సుతో క్రమంగా తగ్గుతుంది. ఈ క్రింది ఉదాహరణ ద్వారా మీరు సులభంగా అర్థం చేసుకోవచ్చు

వయస్సు (సంవత్సరాలు)	అసెట్ క్లాస్ E	అసెట్ క్లాస్ C	అసెట్ క్లాస్ G
35 వరకు	25	45	30
36	24	43	33
37	23	41	36
38	22	39	39
39	21	37	42
40	20	35	45
41	19	33	48
42	18	31	51
43	17	29	54
44	16	27	57
45	15	25	60
46	14	23	63
47	13	21	66
48	12	19	69
49	11	17	72
50	10	15	75
51	9	13	78
52	8	11	81
53	7	9	84
54	6	7	87
55 మరియు ఆ పైన	5	5	9

పన్ను ప్రయోజనాలు

ఎన్‌పిఎస్(NPS) వ్యక్తులు మరియు కార్పొరేట్ ఉద్యోగులకు సేవింగ్స్ కి మరియు విత్ డ్రా చేయడానికి లేదా ఎగ్జిట్ కి వివిధ పన్ను ప్రయోజనాలను అందిస్తుంది. ఈ అంశాలను సంబంధించిన ముఖ్యాంశాలను క్రింద పొందుపరచాము.

సేవింగ్స్‌పై ఎన్‌పిఎస్ (NPS) కింద పన్ను వ్యక్తులకు పన్ను ప్రయోజనాలు

- మీరు సెక్షన్ 80 CCE* కింద ₹ 1.5 లక్షల సీలింగ్‌తో ఎన్ పిఎస్(NPS) లో సేవింగ్స్ చేసినందుకు సెక్షన్ 80 CCD (1A) కింద పన్ను ప్రయోజనాలను పొందవచ్చు.
- ఎన్‌పిఎస్(NPS) (టైర్ I ఖాతా)లో ₹ 50,000 వరకు పెట్టుబడికి అదనపు మినహాయింపు సెక్షన్ 80 CCD (1B) కింద ఎన్ పిఎస్(NPS) సబ్‌స్క్రైబర్‌లకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుంది.

*సెక్షన్ 80 CCE ప్రకారం, సెక్షన్ 80 C, సెక్షన్ 80 CCC మరియు సెక్షన్ 80 CCDలోని సబ్‌సెక్షన్ (1) కింద పన్ను మినహాయింపుల మొత్తం ₹ 1.5 లక్షలకు మించకూడదు.

కార్పొరేట్ ఉద్యోగులకు పన్ను ప్రయోజనం

కార్పొరేట్ ఉద్యోగులు సెక్షన్ 80 CCD (2) ప్రకారం జీతంలో 10% వరకు వారు సేవ్ చేసినందుకు అదనపు పన్ను ప్రయోజనాలను క్లెయిమ్ చేయవచ్చు. ఇది సెక్షన్లు 80 CCD (1A) మరియు 80 CCD (1B) (మొత్తం పరిమితికి లోబడి అన్ని పెట్టుబడి పథకాలకు ₹ 7.5 లక్షలు) ప్రకారం ఇది పేర్కొన్న పరిమితుల కంటే ఎక్కువగా ఉంటుంది

మీ ఎన్‌పిఎస్ (NPS) అకౌంట్ని ఎలా తెరవాలి?

సరే, ఇప్పుడు మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని తెరిచేందుకు తగిన సమయం. ఎలాగో తెలుసుకోవాలనుకుంటున్నారా? దీనికి రెండు మార్గాలు ఉన్నాయి. మీరు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ లో మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని తెరవవచ్చు - మీ ఛాయస్ ప్రకారంగా.

ఆన్‌లైన్

eNPS ప్లాట్‌ఫారమ్ https://www.npstrust.org.in/content/open-your-nps-account-online ని ఉపయోగించి మీ ఎన్‌పిఎస్ (NPS) అకౌంట్ని ఆన్‌లైన్‌లో తెరవవచ్చు. ఇది చాల త్వరగా పూర్తవుతుంది మరియు సులభం; మీరు మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్ ద్వారా సేవింగ్స్ చేయవచ్చు.

ఆఫ్‌లైన్

మీకు సహాయం చేయడానికి PFRDA పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ (POP) ఎంటిటీలను నియమిస్తుంది. ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ తెరవడం ఫారమ్‌లను POPల నుండి సేకరించి సంబంధిత డాక్యుమెంట్లతో పాటు వారికి సబ్మిట్ చేయవచ్చు. మీరు POP ల ద్వారా కూడా సేవింగ్స్ చేయవచ్చు. మీరు కేంద్ర, రాష్ట్ర లేదా ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి అయితే, ఎన్‌పిఎస్(NPS) నమోదు కోసం మీ HR విభాగాన్ని సంప్రదించండి. చాలా POPలు ఇప్పుడు మీరు అకౌంట్ తెరవడానికి ఆన్‌లైన్ ఎంపికను అందిస్తున్నాయి.

విత్ డ్రాల్ / ఎగ్జిట్

ఎన్‌పిఎస్(NPS) యొక్క అనేక ప్రయోజనాల్లో ఇది ఒకటి, ఇది వ్యక్తిగత అవసరాలను నిర్వహించడానికి మీ నిధులను యాక్సెస్ చేసే అవకాశాన్ని ఇస్తుంది.
ఎలాగో చూద్దాం.

ఎగ్జిట్

మీరు ఎన్‌పిఎస్(NPS) నుండి పూర్తిగా ఎగ్జిట్ అవ్వవచ్చు మరియు క్రింది పరిస్థితులలో మీ సబ్‌స్క్రిప్షన్ ని ముగించవచ్చు.

ఎగ్జిట్ (60 సంవత్సరాలకు/పదవీ విరమణ తేదీకి ముందు)

మెచ్యూరిటీకి ముందే ఎగ్జిట్ అయిన సందర్భాలలో, రెగ్యులర్ పెన్షన్ ను అందించడానికి యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీరు సేకరించిన ఫండ్‌లో కనీసం 80% ఉపయోగించాలి. మిగిలిన 20% మొత్తాన్ని ఒకేసారి తీసుకోవచ్చు.

ఎన్‌పిఎస్(NPS) కింద అకౌంట్ తెరవడానికి కనీసం 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత అనుమతించబడుతుంది. సేకరించింది ₹ 2.5 లక్షల కంటే తక్కువ ఉంటే, పదవీ విరమణ సమయంలో అది పూర్తిగా ఒకేసారి చెల్లించబడుతుంది.

వాయిదా వేసే /నిలిపి వేసే ఎంపిక
మెచ్యూరిటీకి ముందే ఎగ్జిట్ అయిన సందర్భాలలో, పెన్షన్ గా లేదా ఒకేసారి విత్ డ్రా చేసే అవకాశం మీకు ఉండదు.

రిటైర్మెంట్ లో

మీకు 60 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు, మీరు లమ్ సమ్ గా 60% వరకు విత్‌డ్రాల్ చేసేందుకు ఎంచుకోవచ్చు మరియు మిగిలిన 40% (తప్పనిసరి యాన్యుటైజేషన్) సాధారణ పెన్షన్ కోసం ఉపయోగించవచ్చు.

ఎగ్జిట్ (18-60 చేరినవారికి/జాయిన్ అయిన వారికీ)

60 సంవత్సరాలకు ముందు లేదా పదవీ విరమణ (5 సంవత్సరాలు పూర్తి కావడానికి లోబడి)

- యాన్యుటైజేషన్ = కనిష్టంగా 80%
- విత్‌డ్రా చేయగల మొత్తం = గరిష్టంగా 20%
- కార్పస్ ₹ 2.5 లక్షల కంటే తక్కువ ఉంటే, పూర్తిగా విత్‌డ్రా చేసేందుకు అనుమతించబడుతుంది

60 సంవత్సరాలు మరియు 75 సంవత్సరాల వయస్సు వరకు

- యాన్యుటైజేషన్ = కనిష్టంగా 40%
- విత్‌డ్రా చేయగల మొత్తం = గరిష్టంగా 60%
- కార్పస్ ₹ 5 లక్షల కంటే తక్కువ ఉంటే, పూర్తిగా విత్‌డ్రా చేసేందుకు అనుమతించబడుతుంది
- 75 సంవత్సరాల వయస్సు వరకు కొనసాగించుకునే ఎంపిక
- 75 సంవత్సరాల వయస్సు తర్వాత లమ్ సమ్ గా అందుకునే ఎంపిక మరియు వార్షిక వాయిదాలలో ఉపసంహరించుకునే ఎంపిక. 75 సంవత్సరాల వయస్సు వరకు యాన్యుటీని కొనుగోలు చేయడం.

ఏదైనా కారణంగా మరణం సంభవిస్తే

- నామినీ 100% పెన్షన్ డబ్బును ఒకేసారి విత్‌డ్రా చేయవచ్చు
- నామినీ కార్పస్ ఉపయోగించి యాన్యుటీని కొనుగోలు చేయడానికి కూడా ఎంచుకోవచ్చు

ఎగ్జిట్(60 సంవత్సరాల తర్వాత చేరడం /జాయిన్ అవ్వడం)

3 సంవత్సరాలు పూర్తి కాకముందే

- యాన్యుటైజేషన్ = కనిష్టంగా 80%
- విత్‌డ్రా చేయగల మొత్తం = గరిష్టంగా 20%
- కార్పస్ ₹ 2.5 లక్షల కంటే తక్కువ ఉంటే, పూర్తిగా విత్‌డ్రా చేయడానికి అనుమతించబడుతుంది

3 సంవత్సరాల నుండి 75 సంవత్సరాల మధ్య పూర్తి చేసిన తర్వాత

- యాన్యుటైజేషన్ = కనిష్టంగా 40%
- విత్‌డ్రా చేయగల మొత్తం = గరిష్టంగా 60%
- కార్పస్ ₹ 5 లక్షల కంటే తక్కువ ఉంటే, పూర్తిగా విత్‌డ్రా అనుమతించబడుతుంది

ఏదైనా కారణంగా మరణం సంభవిస్తే

- నామినీ 100% పెన్షన్ డబ్బును ఒకేసారి విత్‌డ్రా చేయవచ్చు
- నామినీ కార్పస్ ఉపయోగించి యాన్యుటీని కొనుగోలు చేయడానికి కూడా ఎంచుకోవచ్చు

వాయిదా వేసే /నిలిపి వేసే ఎంపిక
పదవీ విరమణ తర్వాత, మీరు మీ పెన్షన్‌ను మరియు ఏకమొత్తం ఉపసంహరణను 75 సంవత్సరాల వరకు వాయిదా వేయడాన్ని ఎంచుకోవచ్చు.

పాక్షిక విత్ డ్రా

ఇక్కడ జాబితా చేయబడిన పరిస్థితులలో మీ సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతున్న సమయంలో పాక్షిక విత్ డ్రా మూడు సార్లు చేయవచ్చు.

- పిల్లల ఉన్నత విద్య లేదా వారి వివాహం
- మీ స్వంత పేరుతో ఇంటిని కొనుగోలు చేయడం లేదా నిర్మించడం
- మీకు మరియు మీ ప్రియమైన వారి ఆసుపత్రి అవసరాలకు
- ఎన్‌పిఎస్(NPS)కి కనీసం 3 సంవత్సరాల సబ్ స్క్రిప్షన్ చేసినప్పుడు
- ప్రతి విత్ డ్రా మీరు సేకరించి సేవ్ చేస్తున్న 25% కి మించకూడదు
- 75% కంటే ఎక్కువ అంగవైకల్యం ఏర్పడినప్పుడు
- ఏదైనా నిర్దిష్ట అనారోగ్యానికి ట్రీట్మెంట్
- స్కిల్ డెవలప్‌మెంట్/రీ-స్కిల్లింగ్ లేదా ఏదైనా ఇతర స్వీయ-అభివృద్ధి కార్యకలాపాలు
- మీ స్వంత వెంచర్ లేదా ఏదైనా స్టార్టప్ ఏర్పాటు

గుర్తుంచుకోండి, మీ సబ్‌స్క్రిప్షన్ వ్యవధిలో ఉపసంహరణలు **గరిష్ఠంగా మూడు సార్లు మాత్రమే** అనుమతించబడతాయి.

నామినిని ఎంచుకోవడం

పదవీ విరమణ తర్వాత మీ అన్ని అవసరాలను తీర్చుకోవడానికి మీరు చాలా డబ్బు పెట్టుబడి పెట్టారని అనుకుందాం. పదవీ విరమణకు ముందు లేదా తర్వాత దురదృష్టవశాత్తు మరణించిన సందర్భంలో ఆ సేకరించిన/దాచుకున్న పెన్షన్ డబ్బు ఏమవుతుందని మీరు అనుకుంటున్నారు? కంగారుపడకండి, మీ పదవీ విరమణ డబ్బును పొందేందుకు నామినీలుగా ఏవైనా మీ కుటుంబసభ్యుల పేరు పెట్టడానికి కూడా ఎన్‌పిఎస్(NPS) మీకు ఇస్తుంది అనుమతిస్తుంది.

మొబైల్ యాప్ మరియు ఆన్‌లైన్ సర్వీసులు

ఇవన్నీ చాలా ఎక్కువగా ఉన్నాయని అనిపించవచ్చని, అందుకే జీవితాన్ని సులభతరం చేయడానికి ఎన్‌పిఎస్(NPS) యూజర్ ఫ్రెండ్లీ మొబైల్ యాప్‌ను కూడా అందిస్తుంది.

మీరు మీ నామినీలను ఎలా ఎంచుకోవచ్చో ఇక్కడ ఉంది

01 ముగ్గురు నామినీల వరకు ఎంచుకోవచ్చు. మైనర్‌ను నియమించడానికి, పుట్టిన తేదీ మరియు సంరక్షకుడి వివరాలు అవసరం

02 POPకి అభ్యర్థన ఫారమ్‌ను పంపడం ద్వారా నామినేట్ చేయండి లేదా eNPS ద్వారా నమోదు చేసుకున్నట్లయితే ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయండి. నామినీ వివరాలను ఆన్‌లైన్‌లో తర్వాత మార్చవచ్చు

మొబైల్ యాప్ మరియు ఆన్‌లైన్ సర్వీసులు



*టైర్ I అనేది మీ పెన్షన్ పొదుపు కోసం; పన్ను ప్రయోజనాలతో
**టైర్ II అనేది మీరు చేయాలనుకుంటే మీ అదనపు పెట్టుబడి ని సేవింగ్స్ గా చేయడం కోసం; విత్ డ్రా పై ఎలాంటి లిమిట్ లేదు (ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పన్ను ప్రయోజనాలు వర్తిస్తాయి)

eNPS ద్వారా రిజిస్టర్ అయితే మీ సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (CRA) వెబ్‌సైట్ పోర్టల్ లేదా POP ద్వారా రిజిస్టర్ అయితే POP వెబ్‌సైట్ పోర్టల్ ని ఉపయోగించినట్లయితే ఎన్‌పిఎస్(NPS) ఆన్‌లైన్ సేవల ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం.

- ఎన్‌పిఎస్(NPS) ద్వారా మీ పెన్షన్ అకౌంట్ ని తెరవండి (టైర్ I మరియు టైర్ II రెండూ)
- మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని ఆన్‌లైన్‌లో తెరవడానికి ఇక్కడ క్లిక్ చేయండి: Fenps.nsdl.com/eNPS/OnlineSubscriberRegistration.html?appType=main
- ఇ-మెయిల్ ఐడి(id) మరియు మొబైల్ నంబర్ వంటి మీ వ్యక్తిగత వివరాలను అప్డేట్ చేయండి
- మీ ప్లాన్ ప్రాధాన్యతలో మార్పులు చేయండి
- మీ టైర్ I మరియు టైర్ II అకౌంట్లకు ప్రారంభంలో మరియు తరువాత సేవింగ్స్ ని చేయండి
- మీ అకౌంట్ వివరాలు/ట్రాన్సక్షన్ లను చూడండి
- ఆన్‌లైన్ సేవలను ఉపయోగించి మీ టైర్ II అకౌంట్ నుండి విత్ డ్రా చేయడానికి అభ్యర్థించండి.

సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (CRA)

ఎన్‌పిఎస్(NPS) లో మీ పెట్టుబడుల పనితీరును ఎలా తనిఖీ చేయాలి అని మీరు ఆలోచిస్తున్నట్లయితే, మీ PRAN కిట్‌తో పాటు అందించిన లాగిన్ ఐడి(id) మరియు పాస్‌వర్డ్‌ని ఉపయోగించి మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్కి లాగిన్ చేయడం ద్వారా మీరు దాన్ని చేయవచ్చు.

ఎన్‌పిఎస్(NPS) అందించే అన్ని ప్రయోజనాలు నిజంగా ఒక అద్భుతం. ఇది అనేక విధాలుగా సమస్యలను /ఫిర్యాదులను తెలియచేయడానికి మీకు అవకాశాన్ని ఇస్తుంది. ఒకసారి చూడండి.

ఫిజికల్ ఫామ్స్ CRAకి మళ్లించబడతాయి

సెంట్రల్ గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (CGMS) యొక్క CRAకి ఫార్వార్డ్ చేయడానికి POP సర్వీస్ ప్రొవైడర్ లకు మీ ఫిర్యాదును సూచించిన ఫార్మటులో సబ్మిట్ చేయండి



కాల్ సెంటర్/ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (IVR)

టోల్ ఫ్రీ నంబర్ 1800-110-708లో PFRDA కాల్ సెంటర్‌ను సంప్రదించండి



వెబ్-బేస్డ్ ఇంటర్ఫేస్

CRA కాల్ సెంటర్‌లో టోల్-ఫ్రీ నంబర్ (022) 24993499తో www.npscra.nsdl.co.in ని సందర్శించడం ద్వారా టెలి-క్వరీ పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబర్ (T-PIN)ని ఉపయోగించి మీ సమస్యను /ఫిర్యాదులను రిజిస్టర్ చేయండి. మీరు మీ ఇంటర్నెట్ వ్యక్తిగత గుర్తింపు సంఖ్య (I-PIN)ని ఉపయోగించి కూడా రిజిస్టర్ చేసుకోవచ్చు.



CRA పోర్టబిలిటీ: సబ్స్క్రిప్షన్ రకంలో మార్పు కారణంగా, అవసరమైతే ఆల్ సిటిజన్ నుండి కార్పొరేట్ మోడల్‌కి మరియు వైస్ వెర్సా ఏదైనా CRAల మధ్య సులభంగా మారండి.

యాన్యుటీలు

నేను ఈ పదాన్ని కొన్ని సార్లు ప్రస్తావించి ఉంటాను, అయితే దీని అర్థం ఏమిటో మీకు తెలుసా? సరే నేను చెప్తాను.

యాన్యుటీలు అనేది ఒకేసరి చెల్లించేపెద్ద మొత్తనికి బదులుగా భవిష్యత్ కాల వ్యవధిలో రెగ్యులర్ ప్రెమెంట్స్ అందించడానికి రూపొందించబడిన ప్రొడక్ట్. మీ సేవింగ్స్ ని యాన్యుటైజ్ చేయడం ద్వారా, మీరు వాటిని మీ జీవితకాలం వరకు ఉండే కాలానుగుణ చెల్లింపుల కోసం మార్చుకోవచ్చు.

విభిన్న ప్రయోజనాలతో అనేక రకాల యాన్యుటీలు ఉన్నాయి.

01 యాన్యుటీ/పెన్షన్ **జీవితాంతం ఒకేవిధమైన రేటుతో చెల్లించాలి.**

02 యాన్యుటీ **5, 10, 15 లేదా 20 సంవత్సరాలు ఖచ్చితంగా** మరియు ఆ తర్వాత యాన్యుటీ తీసుకున్న వ్యక్తి జీవించి ఉన్నంత వరకు చెల్లించబడుతుంది.

03 యాన్యుటీ తీసుకున్న వ్యక్తి **మరణించిన తర్వాత అప్పటి కొనుగోలు ధరకు యాన్యుటీ** చెల్లించబడుతుంది.

04 జీవితాంతం పొందగలిగే యాన్యుటీ **సాధారణ రేటు 3% p.a వద్ద పెరుగుతుంది.**

05 యాన్యుటీ తీసుకున్న వ్యక్తి మరణించిన తర్వాత జీవిత భాగస్వామికి వారి జీవితకాలంలో **చెల్లించాల్సిన యాన్యుటీలో 50% కేటాయించబడుతుంది**

06 యాన్యుటీ తీసుకున్న వ్యక్తి తమరణించిన ర్వాత **జీవిత భాగస్వామికి వారి** జీవితకాలంలో **చెల్లించాల్సిన యాన్యుటీలో 100%** కేటాయించబడుతుంది

07 జీవితకాలంలో **జీవిత భాగస్వామికి చెల్లించాల్సిన 100% వార్షిక చెల్లింపు; చివరిగా జీవించి ఉన్న వ్యక్తి మరణించిన తర్వాత కొనుగోలు ధరతో తిరిగి ఇవ్వబడుతుంది**

మనీరామ్ మంత్రం

- మీరు ఎంచుకునేందుకు రెండు ఎన్‌పిఎస్(NPS) పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి – **యాక్టివ్ ఛాయిస్ మరియు ఆటో ఛాయిస్.**
- వ్యక్తులు మరియు కార్పొరేట్ ఉద్యోగులకు ఎన్‌పిఎస్(NPS) **అనేక పన్ను ప్రయోజనాలను అందిస్తుంది.**
- ఎన్‌పిఎస్(NPS) లో యాన్యుటీ అనేది మీ పదవీ విరమణ ఫండ్‌లో ఒక రకమైన పెట్టుబడి, ఇది **నిర్ణీత సమయంలో లేదా జీవితాంతం రెగ్యులర్ ప్రెమెంట్స్ ని అందిస్తుంది.**

చాప్టర్ 05

అటల్ పెన్షన్ యోజన యొక్క శక్తి/పవర్

భారతదేశంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న చాలా మందికి తమకు పెన్షన్ ప్లాన్ ఉందని తెలియదని మీకు తెలుసా?

నేను మీతో మాట్లాడాలనుకుంటున్న తదుపరి సూపర్‌స్టార్ - **అటల్ పెన్షన్ యోజన** (APY).

ఎపివై (APY) అందించే ప్రయోజనాలు మరియు ప్రజల జీవితంలో ఇది అందించే ప్రయోజనం, పదవీ విరమణ తర్వాత జీవితం ప్రశాంతతను మరియు ఆనందాన్ని అందిస్తుంది.

చెక్ చేయండి.

APY అనేది ప్రభుత్వం-ప్రాయోజిత ప్రణాళిక, ఇది హామీతో కూడిన నెలవారీ పెన్షన్‌ను అందిస్తుంది

పథకంలో అందుబాటులో ఉన్న నెలవారీ పెన్షన్ స్లాబ్‌లు ₹ 1000, 2000, 3000, 4000 లేదా ₹ 5000



సేవింగ్స్ అనేవి ఎంచుకున్న పెన్షన్ అమౌంట్ మరియు స్కీమ్‌లో చేరిన సమయంలో సబ్‌స్క్రైబర్ వయస్సు ఆధారంగా ఉంటాయి.

దీని ఉద్దేశ్యం అధికారిక పెన్షన్ సదుపాయంతో ఎవరికైనా మరియు ప్రతి ఒక్కరికీ సాధారణ నెలవారీ పెన్షన్‌ను అందించడం మరియు ఖర్చులను తీర్చడంలో వారికి సహాయం చేయడం.



మీరు 18 మరియు 40 సంవత్సరాల మధ్య ఉన్నట్లయితే, మీరు APYలో చేరవచ్చు. మీరు ఎంత త్వరగా ప్రారంభిస్తే, మీ పదవీ విరమణ మరింత ప్రశాంతంగా ఉంటుంది.

ఎన్‌పిఎస్(NPS) లాగానే, మీరు మీ ఎపివై(APY) అకౌంట్ను తెరవడానికి రెండు మార్గాలు ఉన్నాయి - ఆఫ్ లైన్ మరియు ఆన్‌లైన్.

1. **ఆఫ్‌లైన్**

- మీకు సేవింగ్స్ ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్ళండి
- APY అప్లికేషన్ ఫారమ్‌ను సబ్మిట్ చేయండి, KYC ప్రాసెస్ను పూర్తి చేయండి
- మీ ఆధార్ కార్డ్ వంటి ఉపయోగకరమైన డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోండి

2. **ఆన్‌లైన్**

మీ బ్యాంక్ యొక్క నెట్ బ్యాంకింగ్ సదుపాయం మిమ్మల్ని త్వరగా మరియు సులభంగా APY అకౌంట్ని తెరవడానికి అవకాశం ఇస్తుంది. మీ APY అకౌంట్ని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవడానికి ఇక్కడ క్లిక్ చేయండి. enps.nsdl.com/eNPS/ApySubRegistration .html

మీ APY అకౌంట్ని ఎలా ఆపరేట్ చేయాలో నేను మీకు చెప్తాను.

- మీరు బ్యాంక్‌తో ఆటో-డెబిట్ సదుపాయాన్ని సెటప్ చేయడం ద్వారా మీ APY అకౌంట్లో సేవ్ చేయవచ్చు ఆలస్య చార్జీలను చెల్లించకుండా ఉండేందుకు
- గడువు తేదీల్లో మీ సేవింగ్స్ అకౌంట్లో బ్యాలెన్స్‌ను నిర్వహించండి
- మీరు ప్రతి సంవత్సరం ఏప్రిల్‌లో ఎక్యుములేషన్ స్టేజిలో మీ పెన్షన్ మొత్తాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి ఎంచుకోవచ్చు
- మీ గ్యారంటీ నెలవారీ పెన్షన్ కోసం మీరు 60 ఏళ్ల వయస్సులో అభ్యర్థనను సబ్మిట్ చేయాలి
- మరణం లేదా ప్రాణాంతక అనారోగ్యం మినహా మీరు 60 ఏళ్లు వచ్చేలోపు ప్లాన్‌ను క్యాన్సిల్ చేసేందుకు అనుమతించబడదు

3. **eAPY**

PFRDA ఇప్పుడు మీ APY అకౌంట్ని తెరవడానికి డిజిటల్ మోడ్‌ను ప్రవేశపెట్టింది. eAPY ద్వారా సబ్‌స్క్రైబర్‌లు పొందే వివిధ ప్రయోజనాలను పరిశీలించండి.

- సమస్య పరిష్కారాలు పూర్తిగా డిజిటల్
- మీ ఇల్లు/ఆఫీస్ నుండి 24/7 నమోదు; బ్యాంకు బ్రాంచ్ని సందర్శించాల్సిన అవసరం లేదు
- ఫిజికల్ గా అప్లికేషన్ ఫారమ్‌ను సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదు
- సమయం, శ్రమ మరియు ఖర్చు ఆదా అవుతాయి

ఇది POP-SP (డిస్ట్రిబ్యూటర్) లకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది.

- సోర్సింగ్ యొక్క అదనపు మోడ్
- మాన్యువల్ గా చూసుకునే పని లేదు - డేటాఫ్లో ఎలక్ట్రానిక్ రూపంలో ఉంటుంది
- భౌగోళిక ప్రాంతాలలో సబ్‌స్క్రైబర్‌లను చేరుకోగల సామర్థ్యంతో పెరిగిన వ్యాప్తి
- తక్కువ సమయం మరియు కృషి
- ఫారమ్‌లను ఫిసికల్ గా స్టోర్ చేయాల్సిన అవసరం లేదు
- మరిన్ని నమోదులను సులభతరం చేయడానికి లీడ్ జనరేషన్ మాడ్యూల్

వయస్సు, చేరిన సమయం మరియు నెలవారీ సేవింగ్స్ మొత్తాన్ని బట్టి APY అకౌంట్ ఎలా పనిచేస్తుందో ఇక్కడ పట్టిక చూపుతుంది.

	ఆశించిన నెలవారీ పెన్షన్	₹ 1,000	₹ 2,000	₹ 3,000	₹ 4,000	₹ 5,000
	నామినీకి కార్పస్ వాపసు	₹ 1.7 లక్షలు	₹ 3.4 లక్షలు	₹ 5.1 లక్షలు	₹ 6.8 లక్షలు	₹ 8.5 లక్షలు
చేరిన /జాయిన్ అయిన వయస్సు (సంవత్సరాలలో)	సేవింగ్స్ చేసిన సంవత్సరాలు	సూచనాత్మక నెలవారీ సేవింగ్స్ (₹ లో)	సూచనాత్మక నెలవారీ సేవింగ్స్ (₹ లో)	సూచనాత్మక నెలవారీ సేవింగ్స్ (₹ లో)	సూచనాత్మక నెలవారీ సేవింగ్స్ (₹ లో)	సూచనాత్మక నెలవారీ సేవింగ్స్ (₹ లో)
18	**42**	**42**	**84**	**126**	**168**	**210**
19	**41**	**46**	**92**	**138**	**183**	**228**
20	**40**	**50**	**100**	**150**	**198**	**248**
21	**39**	**54**	**108**	**162**	**215**	**269**
22	**38**	**59**	**117**	**177**	**234**	**292**
23	**37**	**64**	**127**	**192**	**254**	**318**
24	**36**	**70**	**139**	**208**	**277**	**346**
25	**35**	**76**	**151**	**226**	**301**	**376**
26	**34**	**82**	**164**	**246**	**327**	**409**
27	**33**	**90**	**178**	**268**	**356**	**446**
28	**32**	**97**	**194**	**292**	**388**	**485**
29	**31**	**106**	**212**	**318**	**423**	**529**
30	**30**	**116**	**231**	**347**	**462**	**577**
31	**29**	**126**	**252**	**379**	**504**	**630**
32	**28**	**138**	**276**	**414**	**551**	**689**
33	**27**	**151**	**302**	**453**	**602**	**752**
34	**26**	**165**	**330**	**495**	**659**	**824**
35	**25**	**181**	**362**	**543**	**722**	**902**
36	**24**	**198**	**396**	**594**	**792**	**990**
37	**23**	**218**	**436**	**654**	**870**	**1087**
38	**22**	**240**	**480**	**720**	**957**	**1196**
39	**21**	**264**	**528**	**792**	**1054**	**1318**
40	**20**	**291**	**582**	**873**	**1164**	**1454**

APY పవర్ పై మీకు ఇప్పటికే నమ్మకం కలిగిందని నేను అనుకుంటాను, కానీ నేను ఇంకా మీకు మరిన్ని వివరాలను అందించాలనుకుంటున్నాను. ఇన్ఫర్మేషన్ ఎప్పుడు శక్తివంతమైనదే, కాబట్టి దానితో మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకోవడం ఎల్లప్పుడూ మంచిది.

1. సబ్‌స్క్రైబర్ మరణం తరువాత

- మరణించిన తర్వాత, మీ పెన్షన్‌లో 100% మీ జీవిత భాగస్వామికి చెల్లించబడుతుంది. మీ జీవిత భాగస్వామి మరణించిన తర్వాత, ఈ పెన్షన్ అందించడానికి యాన్యుటీ కొనుగోలు కోసం ఉపయోగించిన మొత్తం మీ నామినీలకు వెళ్తుంది.
- మీ జీవిత భాగస్వామికి ఎపివై(APY) అకౌంట్ని నిర్వహించడానికి లేదా దాన్ని మూసివేయడానికి మరియు మీరు చేసిన సేవింగ్స్ అలాగే ఆర్జించిన ఏవైనా లాభాలను పొందేందుకు ఎంపిక ఉంటుంది.

2. పదవీ విరమణ ప్రయోజనాలు



- APY యొక్క ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, 60 సంవత్సరాల వయస్సు తర్వాత చెల్లించవలసిన నెలవారీ పెన్షన్ ప్రభుత్వంచే హామీ ఇవ్వబడుతుంది. నెలవారీ పెన్షన్ మీరు అందించిన మొత్తంపై ఆధారపడి ఉంటుంది.

3. పన్ను ప్రయోజనాలు

- సెక్షన్ 80C కింద చేసిన సేవింగ్స్ కి పన్ను ప్రయోజనాలను పొందవచ్చు.

మనీరామ్ మంత్రం

APY మీరు ఎంత సేవ్ చేసారు మరియు ఎంచుకున్న పెన్షన్ మొత్తాన్ని బట్టి **ప్రభుత్వ-హామీ పెన్షన్‌ను** అందిస్తుంది.

మీరు **18-40 సంవత్సరాల** మధ్య వయస్సు గలవారైతే APY పథకంలో చేరండి.

APY **మూడు హామీతోకూడిన ప్రయోజనాలను** అందిస్తుంది.

చివరి మాట

మీరు ఈ పుస్తకాన్ని చదివి ఆనందించారని నేను ఆశిస్తున్నాను. ఇది సమగ్రంగా మరియు ఆకర్షణీయంగా ఉందని మరియు పదవీ విరమణ ప్రణాళిక, భవిష్యత్తు కోసం సేవింగ్స్, ఎన్‌పిఎస్(NPS), ఎపివై(APY) మరియు అవి అందించే అనేక ప్రయోజనాల గురించి మీకు అవసరమైన మొత్తం సమాచారాన్ని అందించిందని నేను నమ్ముతున్నాను.

ఇక సెలవు చెప్పే ముందు, మీ పదవీ విరమణ కోసం ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను నేను మీకు గుర్తు చేయాలనుకుంటున్నాను. మీరు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా సరే, వెంటనే ప్రారంభించండి మరియు తర్వాత ప్రయోజనాలను పొందండి. మీ పదవీ విరమణ ప్రణాళిక విషయంలో ఎన్‌పిఎస్(NPS) మరియు ఎపివై(APY) ఈ రెండు కూడా నమ్మదగిన స్నేహితులవంటివి. మీరు మీ పదవీ విరమణ తర్వాత జీవితాన్ని ఆస్వాదించడానికి మీరు వివిధ రకాల పెన్షన్ ప్లాన్‌ల నుండి ఎంచుకోవచ్చు. కాబట్టి, మీరు దేని కోసం చూస్తున్నారు? ఇప్పుడే ప్రారంభించండి. నేను బయలుదేరే ముందు ఒక్క మాట చెప్పాలనుకుంటున్నాను, మీరు ఎప్పుడైనా నన్ను సంప్రదించవచ్చు **011-26517501-03.**

గుర్తుంచుకోండి, మీ ఉద్యోగం నుండి పదవీ విరమణ చేయవద్దు, మీ పదవీ విరమణ కోసం ప్లాన్ చేయండి.

ఎన్‌పిఎస్(NPS) మరియు ఎపివై (APY) వంటి పథకాలతో ప్రయోజనాలను పొందండి.

ఎన్‌పిఎస్(NPS) /PFRDA నుండి నిధుల విడుదల కోసం డబ్బును డిపాజిట్ చేయమని అభ్యర్థిస్తూ ఎవ్వరికి PFRDA ఎప్పుడూ కాల్ చేయదు. మోసం చేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సంప్రదించండి.

నిబంధనల సంబంధించిన పదాలు

A

ఆస్థి
ఒక ఓనర్ యొక్క ఆర్థిక విలువను కలిగి ఉన్న ఏదైనా ప్రాపర్టీ.
అది క్యాష్, ఇన్వెంటరీలు, సెక్యూరిటీలు లేదా రియల్ ఎస్టేట్ రూపంలో ఉండవచ్చు

యాన్యుటీ
ఇది యాన్యుటీని కొనుగోలు చేసే సమయంలో ఎంచుకున్న కాలవ్యవధికి కస్టమర్‌కు రెగ్యులర్ ప్రెమెంట్స్ చేయడానికి ఇన్సూరెన్స్ కంపెనీతో చేసుకునే ఒప్పందం.

ఆస్తి కేటాయింపు
వివిధ ఆస్థి కేటగిరీల మధ్య పెట్టుబడి పోర్ట్‌ఫోలియో విభజన

యాన్యుటెంట్
యాన్యుటీని(రెగ్యులర్ ప్రెమెంట్స్) పొందే వ్యక్తి

అటల్ పెన్షన్ యోజన
అటల్ పెన్షన్ యోజన (APY) అనేది ఒక సాధారణ సహకారాన్ని అందించే పెన్షన్ ప్లాన్, ఇది ₹ 1,000/2,000/3,000/4,000/5,000 వరకు పెన్షన్‌కు హామీ ఇస్తుంది. ఈ పెన్షన్ 60 సంవత్సరాల వయస్సు నుండి ప్రారంభమవుతుంది

B

బాండ్
బాండ్ అనేది రుణానికి ఒక ఆధారం, ఇది ఒక నిర్దిష్ట కాలానికి ఫండ్‌ను వేరియబుల్ గా లేదా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో పెట్టుబడిదారుడు నుండి ఒక సంస్థ డబ్బును అప్పుగా తీసుకోవడం,

C

కార్పస్
పెట్టుబడిదారులందరూ నిర్దిష్ట పథకంలో పెట్టుబడి పెట్టిన మొత్తం డబ్బు

కంపౌండింగ్
ఆదాయాలను మరింతగా వృద్ధి చేయగల ఆస్తి యొక్క సామర్థ్యం, దీని కొరకు వచ్చిన ఆదాయాన్నే తిరిగి పెట్టుబడి పెట్టబడుతుంది / ఆదాయాలను మరింతగా వృద్ధి చేయడానికి వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడి పెట్టగల ఆస్తి యొక్క సామర్థ్యం

E

ఈక్విటీలు
రియల్ ఎస్టేట్ మరియు సాధారణ స్టాక్ వంటివి ఈక్విటీలకు ఉదాహరణలు, ఇక్కడ పెట్టుబడిదారులు యాజమాన్యంలో కొంత భాగాన్ని పొందుతారు

H

హెల్త్ ఇన్సూరెన్స్
ఒక ఇన్సూరెన్స్ కంపెనీ మెడికల్ బిల్స్ కి సంబందించిన మెడికల్ కవరేజీని అందించడానికి చేసుకునే ఒక ఒప్పందం

I

ద్రవ్యోల్బణం
వస్తువులు మరియు సేవల ధరలలో సాధారణ పెరుగుదల కారణంగా కొనుగోలు చేయలేకపోవడం

L

లమ్ సమ్
ఒక ఫైనాన్సియల్ ప్లాన్ ద్వారా పెద్ద మొత్తంగా అందుకున్న వివిధ పెట్టుబడి ప్రయోజనాల మొత్తం

లైఫ్ సైకిల్ ఫండ్
పెట్టుబడిదారుడి ఆశించిన పదవీ విరమణ వయస్సు ఆధారంగా ఆస్తి కేటాయింపును నిర్వహించే ఒక మ్యూచువల్ ఫండ్

లోన్/రుణం
ఒక ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూట్ /వ్యక్తి నుండి లోన్ గా తీసుకున్న మొత్తం డబ్బు తిరిగి చెల్లించబడుతుంది

M

మార్కెట్-లింక్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్
ఇవి డెబిట్ సెక్యూరిటీస్ లేదా బాండ్‌లు, ఇవి మరొక ఆస్తి పనితీరుతో అనుసంధానించబడి తగిన రాబడిని కలిగి ఉంటాయి

N

నేషనల్ పెన్షన్ సిస్టమ్
నేషనల్ పెన్షన్ సిస్టమ్ (NPS) అనేది ప్రతి ఒక్కరికీ తగిన రిటైర్మెంట్ ఆదాయాన్ని అందించే పదవీ విరమణ పొదుపు కార్యక్రమం. ఇది భవిష్యత్తు కోసం తగిన ప్రణాళికను నిర్మించడంలో ప్రజలకు సహాయపడుతుంది

P

పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్
పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ అనేది POP సర్వీస్ ప్రొవైడర్స్ అని పిలవబడే వారి బ్రాంచ్‌ల నెట్‌వర్క్ ద్వారా ఎన్‌పిఎస్(NPS)కింద సబ్‌స్క్రైబర్‌లు/పొటెన్షియల్ సబ్‌స్క్రైబర్‌లకు సర్వీసులను అందించే పంపిణీ ఛానెల్‌లు.

పెన్షన్
పదవీ విరమణ తర్వాత ఒక వ్యక్తికి రాష్ట్రం లేదా మునుపటి ఉద్యోగం కల్పించిన సంస్థ రెగ్యులర్ గా చెల్లించే డబ్బు

పేఅవుట్
కాంపెన్సేషన్ లేదా డివిడెండ్‌గా ఎవరికైనా చెల్లించిన పెద్ద మొత్తం

పాక్షిక విత్ డ్రాల్
పాలసీ వ్యవధిలో పాలసీదారుడు ఫండ్‌లోని కొంత భాగాన్ని డబ్బును తీసుకోవడం /విత్‌డ్రా చేయడం

R

రెగ్యులేటరీ బాడీ
మానవ కార్యకలాపాలకు సంభందించిన చట్టబద్ధంగా పట్టించుకోకుండా ఉన్న అంశాలకు బాధ్యత వహించే పబ్లిక్ ఆర్గనైజేషన్ లేదా ప్రభుత్వ సంస్థ

పెట్టుబడి పై వచ్చే రాబడి
పెట్టుబడిపై రాబడి (ROI) అనేది పెట్టుబడి యొక్క లాభదాయకత లేదా సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగించే మెట్రిక్.

రిస్క్
ఆర్థిక సాధనం యొక్క రాబడి రేటు ఎప్పుడు ఒకేలా ఉండదు మరియు నష్టాలకు లోబడి ఉండవచ్చు

S

S2 ఫామ్
ఈ ఫామ్ సబ్‌స్క్రైబర్ వ్యక్తిగత వివరాలు, నామినీ వివరాలు, I-Pin/T-Pin లేదా PRAN కార్డ్‌ని మళ్లీ జారీ చేయడంలో మార్పు/దిద్దుబాటు కోసం ఉపయోగిస్తారు

సేవా ప్రదాత/సర్వీస్ ప్రొవైడర్
రికార్డ్ కీపింగ్, ప్లాన్ ఎడ్యుకేషన్ మరియు ఫైనాన్షియల్ ప్లాన్ అడ్మినిస్ట్రేషన్ రూపంలో సేవలను అందించే కంపెనీ లేదా సంస్థ

సూపర్‌యన్యుయేషన్/పదవి విరమణ
ప్రజలు పని చేస్తున్నప్పుడు ఫండ్‌కు చెల్లించే డబ్బు, తద్వారా వారు తమ వృద్ధాప్యంలో పని చేయడం ఆపివేసినప్పుడు పేమెంట్లను అందుకుంటారు

T

టైర్-1 ఎన్‌పిఎస్(NPS) అకౌంట్
ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ల యొక్క అత్యంత ప్రాథమిక రూపం. పెట్టుబడిదారులు ఈ ఖాతాలలో సంవత్సరానికి ₹ 1,000 వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

పన్ను ప్రయోజనాలు
ఒక వ్యక్తి లేదా సంస్థ ఒక నిర్దిష్ట పరిస్థితిలో సాధారణంగా చెల్లించాల్సిన పన్ను మొత్తంలో తగ్గింపు

V

వాల్యుయేషన్
వాల్యుయేషన్ అనేది ఆస్తి యొక్క ప్రస్తుత విలువను కొలిచే గణన

అటల్ పెన్షన్ యోజన

ఆన్‌లైన్ APY సబ్‌స్క్రైబర్ల రిజిస్ట్రేషన్

enps.nsdl.com/eNPS/
ApySubRegistration.html

మీరు 18 మరియు 40 సంవత్సరాల మధ్య ఉన్నట్లయితే, మీరు అటల్ పెన్షన్ యోజనలో చేరవచ్చు.
మీ సమీప బ్యాంకు/ పోస్టాఫీసు బ్రాంచ్ని సంప్రదించండి, 18008891030కి కాల్ చేయండి (టోల్-ఫ్రీ) లేదా ఈరోజే www.pfrda.org.in ని సందర్శించండి.

నేషనల్ పెన్షన్ సిస్టమ్

మీ ఎన్‌పిఎస్(NPS) అకౌంట్ని ఆన్‌లైన్‌లో తెరవండి

www.npstrust.org.in/content/
open-your-nps-account-online

ఎన్‌పిఎస్(NPS) లేదా మీ సమీప POP-SP (డిస్ట్రిబ్యూటర్)గురించి మరింత తెలుసుకోవడానికి, మా టోల్ ఫ్రీ నంబర్ 1800222080కి కాల్ చేయండి, ఎన్‌పిఎస్(NPS) కి 56677కి SMS చేయండి లేదా సందర్శించండి: www.pfrda.org.in.

ఆర్థిక అక్షరాస్యత మరియు శిక్షణ విభాగం, PFRDA.

"In case of any ambiguity in understanding the context of the words written in this booklet, the English version of the same will prevail"
"ఈ బుక్‌లెట్‌లో వ్రాసిన పదాల సందర్భం స్పష్టంగా అర్థం కాకపోతే, దాని యొక్క ఇంగ్లీష్ పాఠాంతరం అమలు చేయబడుతుంది"